

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 30 అక్టోబర్ 2024 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326





## పోలీసులకు శుభవార్త.. ఆ నిధుల విడుదల

- పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్ల మంజూరు
- పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను భారీ స్థాయిలో విడుదల చేసిన రేవంత్ ప్రభుత్వం

హైదరాబాద్

తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. పోలీస్ సిబ్బందికి సరెండర్ - మిగతా3లో

# జనవరి నుంచి సన్నబియ్యం

- ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను వరుసగా నెరవేరుస్తున్న ప్రభుత్వం
- తాజాగా చెప్పిన గుడ్ న్యూస్, పేద ప్రజలందరికీ గొప్పవరమనే చెప్పవచ్చు
- మధ్య తరగతి, ధనిక కుటుంబాలలో కనిపించే సన్నబియ్యం ఇక పేదలకు కూడా అందనున్నాయి
- పేదలకు జనవరి నుండి రేషన్ షాపుల ద్వారా, సన్న బియ్యం సరఫరా సాగిస్తామంటూ తాజాగా ప్రకటన



హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సూపర్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను వరుసగా నెరవేరుస్తున్న ప్రభుత్వం.. తాజాగా చెప్పిన గుడ్ న్యూస్, పేద ప్రజలందరికీ గొప్పవరమనే చెప్పవచ్చు.మధ్య తరగతి, ధనిక కుటుంబాలలో కనిపించే సన్నబియ్యం ఇక పేదలకు కూడా అందనున్నాయి. సూపర్ సిక్స్ పథకాల హామీతో అధికారం చేజిక్కించుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని అమలు పరచడంలో ఏమాత్రం - మిగతా3లో



## కెనడాలో భారత్ సహా విదేశీ విద్యార్థులకు షాక్

- ఉచితంగా ఆహారాన్ని అందించే ఫుడ్ బ్యాంకు సేవల్లో కోత
- మొదటి ఏడాది విద్యార్థులకు ఈ సౌలభ్యం కల్పించకూడదని వాంకోవర్ ఫుడ్ బ్యాంక్ నిర్ణయం
- ఇప్పటికే స్టూడెంట్ డిపాజిట్ రెట్టింపు
- తాజా నిర్ణయంతో విదేశీ విద్యార్థులకు ఇక్కట్లు

## వారంలో బహిరంగ క్షమాపణలు చెప్పండి

కేంద్ర మంత్రి బండి సంజయ్.



హైదరాబాద్

లీగల్ నోటీసులకు భయపడేది లేదు.. నా వ్యాఖ్యల్లో తప్పేలేదు.. నాకే కేటీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలంటూ రివర్స్ అటాక్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. మాజీ మంత్రి కేటీఆర్ తనకు పంపిన లీగల్ నోటీసులపై బండి సంజయ్ స్పందించారు.మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్దేశించి, బండి సంజయ్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై స్పందిస్తూ.. బీఆర్ఎస్ పాలనలో ట్యాపింగ్ జరిగిందని విమర్శలు చేశారు



## దీపోత్సవానికి ముస్తాబవుతున్న అయోధ్య

- 28 లక్షల దీపాలతో ప్రపంచ రికార్డుకు సిద్ధం
- గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది.
- మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు
- రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని భావన



## ఈ దీపావళి చారిత్రాత్మకం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఈ రోజు దేశం ధన్‌తేరస్ పండుగ, ధన్వంతరి జయంతి వేడుకలు జరుపుకుంటుంది
- పండుగ సమయంలో ప్రజలంతా తమ ఇంటికి కావాల్సిన కొత్త వస్తువులను కొనుగోలు చేస్తారు.
- దేశంలోని వ్యాపారవేత్తలకు నేను ప్రత్యేకంగా శుభాకాంక్షలు

# మూసీ ప్రాజెక్టుపై వెనక్కి తగ్గేదిలేదు



- నవంబర్ 1న పనులు ప్రారంభిస్తాం..
- మూసీ నది పునరుజ్జీవ పనులపై సీఎం రేవంత్ కీలక ప్రకటన
- మూసీ పునరుజ్జీవ పనులపై ప్రభుత్వం ముందుకు వెళుతుందన్న ముఖ్యమంత్రి
- సచివాలయంలో పిచ్చాపాటిగా మాట్లాడిన ముఖ్యమంత్రి
- నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ను... గేమ్ ప్లాన్ తెలుసు: రేవంత్ రెడ్డి
- మూసీ నదిని బాగుచేసేవాడు ఒకడొచ్చాడని ప్రజలకు తెలిసిందన్న రేవంత్ రెడ్డి
- 55 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవం చేస్తే అద్భుత నగరమవుతుందని వ్యాఖ్య
- కేటీఆర్, హరీశ్ రావు, ఈటల అందరూ సలహాలు ఇవ్వవచ్చు అని సూచన

హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఇవాళ(మంగళవారం) మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. "మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు" అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారు? అని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ ఎక్స్‌పైరీ - మిగతా3లో




## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

- నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ
- సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి
- సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు - మిగతా3లో



## విమానాలకు బాంబు బెదిరింపుల వెనుక మహారాష్ట్ర వ్యక్తి..!

- ఉగ్రవాదంపై పుస్తకం రాశాడట..!
- గత 13 రోజుల్లో దాదాపు 300పైగా బెదిరింపులు
- ఫేక్ బాంబు బెదిరింపుల వెనుక సదరు వ్యక్తి హస్తం ఉన్నట్లు సమాచారం.
- సదరు వ్యక్తి 2021లో ఓ కేసులో అరెస్టయ్యాడు
- ఒకే ఉగ్రవాదంపై ఒక పుస్తకాన్ని రాశాడు.



## జనాభా గణనలోనే కులగణన చేపట్టాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య
- కరోనాతో నాలుగు సంవత్సరాలు ఆలస్యంగా జరిగింది
- దేశంలోని అన్ని పార్టీలు, అన్ని కులాలు కులగణన చేయాలని డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం శోచనీయం
- ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న కర్ణాటక, ఏపీ, తమిళనాడుతో సహా అనేక రాష్ట్రాల్లో కులగణన చేపట్టారు.
- మండల కమిషన్‌తో సహా రాష్ట్రస్థాయి 265 బీసీ కమిషన్స్ సైతం కులగణనపై సిఫారసు చేశాయి

# ఈ దీపావళి చారిత్రాత్మకం

**న్యూఢిల్లీ:** ఈ దీపావళి చారిత్రాత్మకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదలో రూ.12,850కోట్ల విలువైన పనులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానిని కేంద్రమంత్రులు జేపీ నడ్డా, మన్సుఖ్ మాండవీయ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు దేశం ధన్‌తేరస్ పండుగ, ధన్వంతరి జయంతి వేడుకలు జరుపుకుంటుందన్నారు. ధన త్రయోదశి, భగవాన్ ధన్వంతరి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సమయంలో ప్రజలంతా తమ ఇంటికి కావాల్సిన కొత్త వస్తువులను కొనుగోలు చేస్తారన్నారు.
దేశంలోని వ్యాపారవేత్తలకు నేను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ దీపావళి చారిత్రాత్మకమన్న ఆయన.. దాదాపు 500 ఏళ్ల తర్వాత మళ్లీ మరో అద్భుతమైన సందర్భం వచ్చిందన్నారు. అయోధ్యలోని రామ్‌లల్లా జన్మస్థలంలో నిర్మించిన ఆలయంలోనూ వేలాది దీపాలను వెగిలించనున్నట్లు పేర్కొన్నారు. ఇదో అద్భుత వేడుకగా నిలువనుందన్నారు. 500 ఏళ్ల తర్వాత ఈసారి ఈ నిరీక్షణ ఫలించిందన్నారు. ప్రస్తుతం 150కి పైగా దేశాల్లో ఆయుర్వేద దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయుర్వేదం పట్ల ఆకర్షితులవుతున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు.

**ఆ రెండు రాష్ట్రాల వయోవృద్ధులకు మోదీ క్షమాపణ**

రాజకీయ ప్రయోజనాలను ఆశించే "ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్"ను ఢిల్లీ పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తప్పుపట్టారు. ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌ను 70 ఏళ్ల వయోపరిమితికి తాము విస్తరించినప్పటికీ ఉచిత చికిత్స అందనందుకు ఢిల్లీ, బెంగాల్ వయోవృద్ధులకు ప్రధాని క్షమాపణలు తెలిపారు. 70 ఏళ్లు పైబడిన వారిందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయాన్ని ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా మంగళవారంనాడిక్కడ ప్రధాని ప్రారంభించారు. కేంద్ర



ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యాక్రమాలను, చిన్నారుల వ్యాక్సినేషన్‌కు ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్‌ను మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా ఆ రాష్ట్రాల్లో అనారోగ్యంతో ఉన్న వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు.
వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ భారత్ పథకం పుట్టిందని చెప్పారు. ఈ పథకం ద్వారా పేదలకు 5 లక్షల వరకూ ఉచిత వైద్యం అందుతుందని, నాలుగు కోట్లకు పైగా దేశ ప్రజలు ప్రయోజనం పొందుతారని వివరించారు.

**ఆ రెండు రాష్ట్రాలు ఎందుకు అమలు చేయలేదు?**

ఆయుష్మాన్ భారత్ పథకంలో తమ ప్రభుత్వంలో చేరడం లేదని 2019లో ఆరోగ్య శాఖ మంత్రిగా కూడా ఉన్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. రాష్ట్రాలు 40 శాతం ఖర్చులు భరించాల్సి ఉండగా మొత్తం క్రెడిట్ కేంద్రం కొట్టేయాలనుకుంటోందన్నారు. ఢిల్లీ ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరడం లేదని అప్పట్లో ప్రకటించింది. చాలినంత మంది ప్రజలను పథకంలోకి తీసుకురావడం లేదని, అందుకు ప్రతిగా తాము సొంత ఆరోగ్య బీమా పథకాన్ని అమలుకు కసరత్తు చేస్తున్నట్టు పేర్కొంది.

# దీపోత్సవానికి ముస్తాబవుతున్న అయోధ్య

దీపావళి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి



ఆదిత్యానాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

## కెనడాలో భారత్ సహా విదేశీ విద్యార్థులకు షాక్



ఉన్నత చదువుల కోసం కెనడా వెళ్లి అష్టకష్టాలు పడుతున్న భారత్ సహా అంతర్జాతీయ విద్యార్థులకు అక్కడి ఫుడ్ బ్యాంకులు షాకిస్తున్నాయి. విదేశీ విద్యార్థులు ఎక్కువగా ఆధారపడే వీటి సేవలపై కోత పెట్టాలని ట్రూడో సర్కార్ నిర్ణయించినట్టు తెలిసింది. అదే జరిగితే అక్కడి విదేశీ విద్యార్థులకు ఆహార కష్టాలు తప్పవు. ఆహారం ధరలు పెరిగిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో మొదటి ఏడాది విద్యార్థులకు ఈ సౌలభ్యం కల్పించకూడదని వాంకోవర్‌లోని ఫుడ్‌బ్యాంక్ నిర్ణయించింది. ఇక్కడి ఫుడ్ బ్యాంకులపై ఆధారపడుతున్న వారి సంఖ్య ఏటికేడు పెరుగుతోంది. ఈ మార్చిలో 20 లక్షల మంది విద్యార్థులు వీటిని ఆశ్రయించారు. గతేడాదితో పోలిస్తే ఇది 6 శాతం ఎక్కువ కాగా, ఐదేళ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. ఉన్నత చదువుల కోసం కెనడా వచ్చే విదేశీ విద్యార్థుల జీవన వ్యయ పరిమితిని ప్రభుత్వం ఇప్పటికే రెట్టింపు చేసింది. గతంలో ఇది 10 వేల డాలర్లుగా ఉండగా, ఈ ఏడాది జనవరి 1 నుంచి స్టూడెంట్ డిపాజిట్‌ను రెట్టింపు చేసి 20,635 డాలర్లకు పెంచింది. ఇప్పుడు ఫుడ్ బ్యాంకులు కూడా సేవలకు స్వస్తి చెప్పాలని నిర్ణయించడం పట్ల విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


# ఢిల్లీలో కాస్త మెరుగుపడిన గాలి నాణ్యత..

## అయినా ప్రమాదకరంగానే ఏక్యూఐ



దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది.
అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, ఓఖ్లాఫేజ్ %-% 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

## విమానాలకు బాంబు బెదిరింపుల వెనుక మహారాష్ట్ర వ్యక్తి..!



పలు ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలకు ఇటీవల కాలంలో బాంబు బెదిరింపులు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. గత 13 రోజుల్లో దాదాపు 300పైగా బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులు వెనుక ఎవరున్నారు? అనే ప్రశ్నలు అందరి మదిలో ఎదురయ్యాయి. ఈ క్రమంలో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న నాగ్‌పూర్ పోలీసులు పురోగతి సాధించారు. మహారాష్ట్రలోని గోందియాకు చెందిన 35 సంవత్సరాల వ్యక్తికి గుర్తించారు. ఫేక్ బాంబు బెదిరింపుల వెనుక సదరు వ్యక్తి హస్తం ఉన్నట్లు సమాచారం. నాగ్‌పూర్ సిటీ పోలీస్ స్పెషల్ బ్యాంక్ ఆ వ్యక్తిని జగదీశ్ ఉకేయిగా గుర్తించినట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు. సదరు వ్యక్తి 2021లో ఓ కేసులో అరెస్టయ్యాడు. ఒకే ఉగ్రవాదంపై ఒక పుస్తకాన్ని రాశాడు. ప్రస్తుతం పరారీలో ఉన్నాడని.. డీసీపీ శ్వేతా ఖేద్కర్ నేతృత్వంలోని దర్యాప్తులో వెల్లడైందని తెలుస్తున్నది. ప్రధానమంత్రి కార్యాలయం, రైల్వేమంత్రి, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్, ఎయిర్‌లైన్ కార్యాలయాలు, డీజీపీ, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, వివిధ ప్రభుత్వ సంస్థలకు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు మెయిల్స్ ఉకెయి పంపినట్లు పేర్కొన్నారు. ఇక మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఫడ్నవీస్‌కు సైతం బెదిరింపులు రావడంతో ఆయన భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. అయితే, సదరు వ్యక్తి తనకు తెలిసిన రహస్య ఉగ్రవాద కోడ్‌లో మాట్లాడేందు.. ప్రధాని మోదీతో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని ఆ బెదిరింపుల్లో జగదీశ్ పేర్కొన్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని.. పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టామని.. త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఉకెయిని పట్టుకునేందుకు ప్రస్తుతం సిట్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా.. గత 13 రోజుల్లో 300 భారతీయ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందులో ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా మాత్రమే బెదిరింపులు వచ్చాయని దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారానే ఎక్కువగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలు ప్రభుత్వ సంస్థలు పేర్కొన్నాయి. ఈ నెల 22న ఒకే రోజు ఇండిగో, ఎయిర్ ఇండియాకు చెందిన 13 విమానాలు సహా దాదాపు 50 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## క్యాన్సర్ ఔషధాలపై కీలక ఆదేశాలు జారీ చేసిన కేంద్రం..



**ఢిల్లీ:** క్యాన్సర్ రోగుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యాధితో బాధపడుతున్న వారికి ఊరట నిచ్చేలా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మూడు ప్రధాన ఔషధాల ఎంఆర్‌పీ ధరలను తగ్గించింది. ఈ మేరకు నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ మూడు క్యాన్సర్ నిరోధక ఔషధాల ధరలు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో చికిత్సలో వాడే ట్రాస్టూజుమాబ్, ఒసిమెర్టినిబ్, దుర్వాలుమాబ్ అనే మందుల ధరలు తగ్గనున్నాయి. ఈ వ్యాధి నిరోధానికి వినియోగించే మందులు బాగా ఖరీదైనవి. సామాన్య ప్రజలకు సైతం వాటిని సరసమైన ధరలకు అందించాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని మోదీ సర్కార్ తెలిపింది. ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్ 2024-25లోనే వీటికి కస్టమ్స్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ విభాగం ఈ మూడు మందులపై కస్టమ్స్ డ్యూటీని రద్దు చేసింది. అలాగే జీఎస్టీ రేటు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. ఈ మేరకు ఎంఆర్‌పీని తగ్గించాలని తయారీదారులను ఎన్‌పీపీఏ ఆదేశించింది. ధరల మార్పు గురించి డీలర్లు, రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లు, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని సూచించింది.

## రతన్ టాటా అలా అడుగుతారని అసలు ఊహించ లేదు

**ముంబయి :** ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్ సంస్థల అధిపతి రతన్ టాటా ఇటీవల మృతి చెందారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని బాలీవుడ్ బాద్ షా అమితాబ్ గుర్తు చేసుకున్నారు. అమితాబ్ బచ్చన్ సారథ్యంలో కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 కార్యక్రమం ప్రస్తుతం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ దర్శకులు ఫరాఖాన్, నటుడు బొమన్ ఇరానీ పాల్గొన్నారు. అమితాబ్.. తనకు రతన్ టాటాతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నెమరేసుకున్నారు. దేశంలోనే ప్రముఖ సంస్థకు అధిపతి అయినా.. రతన్ టాటా చాలా సాదా సీదాగా జీవించారన్నారు. ఒకసారి రతన్ టాటా, తాను లండన్‌కు ఒకే విమానంలో కలిసి ప్రయాణించామని చెప్పారు. విమానం హీత్రో విమానాశ్రయంలో ల్యాండ్ అయిందని.. ఈ సందర్భంగా తనను రిసీవ్ చేసుకునేందుకు వచ్చిన వారిని రతన్ టాటా గుర్తించ లేకపోయారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి కాల్ చేసేందుకు సమీపంలోని ఫోన్ బూత్‌కు ఆయన వెళ్లారన్నారు. ఆ పక్కనే తాను నిలబడి ఉన్నానని పేర్కొన్నారు. అయితే తనను ఆయన ఇలా అడుగుతారని తాను నమ్మలేకపోయానన్నారు. అమితాబ్.. నేను మీ నుంచి కొంత డబ్బు తీసుకోవచ్చా? ఫోన్ చేయడానికి తన వద్ద నగదు లేదన్నారని గుర్తు చేసుకున్నారు.

**రతన్ టాటాలో నిరాడంబరతకు మరో నిదర్శనం**

అలాగే రతన్ టాటాలోని నిరాడంబరతను అమితాబ్ వివరించారు. తన స్నేహితుడితో కలిసి ఓ కార్యక్రమానికి తాను హాజరయ్యానన్నారీ అమితాబ్. ఈ కార్యక్రమానికి రతన్ టాటా కూడా హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమం ముగిసే సమయంలో.. తన స్నేహితుడు వద్దకు రతన్ టాటా వచ్చారన్నారు. తాను మీ ఇంటి వెనుకనే ఉంటానని.. తన ఇంటి వద్ద దింపగలరా? అంటూ నా స్నేహితుడిని రతన్ టాటా కోరారని వివరించారు. తనకు కారు లేదని రతన్ టాటా ఈ సందర్భంగా తెలిపారన్నారు. దీంతో ఆశ్చర్య పోవడం తన వంతు అయిందని పేర్కొన్నారు. ఇది మనం ఊహించగలమా? అంటూ బొమన్ ఇరానీ, ఫరాఖాన్‌తో అమితాబ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక టాటా సంస్థ తాను ముఖ్య పాత్రలో ఏత్బార్ చిత్రాన్ని నిర్మించిందన్నారు. ఈ చిత్రం అంతగా విజయం సాధించలేదని చెప్పారు. ఈ చిత్రం ద్వారా ఆ సంస్థకు 3.5 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అమితాబ్ ఈ కార్యక్రమంలో వివరించారు. అక్టోబర్ 9వ తేదీన రతన్ టాటా మరణించారు. ఆయన మరణంపై ఎక్స్ వేదికగా మొట్ట మొదట అమితాబ్ బచ్చన్ స్పందించిన సంగతి తెలిసిందే.

# మూసీ ప్రాజెక్టుపై వెనక్కి తగ్గేదిలేదు

-మొదటిపేజీ తరువాయి

మెడిసిన్ అని విమర్శించారు. వన్ ఇయర్‌లో కొడుకు చేత తండ్రిని ఫినిష్ చేశానని... ఆ తర్వాత బావతో బామ్మర్దిని ఫినిష్ చేస్తానని అన్నారు. ఆ తర్వాత హరీష్‌రావును ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావులకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తానని... కేటీఆర్ హరీష్ రావు కూడా తనతో కలిసి రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూసీని అభివృద్ధి చేయాలో లేదో ప్రజలను అడుగుదామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### విద్యుత్ కొనుగోళ్లపై విచారణ..

ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### మూసీ పునరుజ్జీవం పనులు ప్రారంభిస్తాం..

మరో 15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు పిలుస్తామన్నారు. మూసీని మరొక సిటీగా అభివృద్ధి చేస్తానన్నారు. కన్సల్టెన్సీకి రూ.141కోట్లతో డీపీఆర్ తయారీకి ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. మూడునెలల్లో నివేదిక వస్తుందన్నారు. మూసీని ఎకో ఫ్రెండ్లీ, వెజిటేరియన్ కాన్సెప్ట్‌తో అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ వెంట రిక్రియేషన్ సెంటర్లు, అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. మూసీ



వెంట రాత్రి 7 నుంచి ఉదయం 7 వరకు మార్కెట్ ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ముందు నేను కాన్సెప్ట్ డెవలప్ చేస్తున్నానని.. తర్వాత ప్రజలను ఒప్పిస్తానన్నారు. వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తానన్నారు. మూసి నిర్వాసితులను ఆదుకుంటామన్నారు. మూసీపై కేటీఆర్, హరీశ్‌రావు, ఈటెల రాజేందర్‌కు ఏమేం కావాలో నాకు గానీ, డిప్యూటీ సీఎంకుగాని, సీఎస్‌కు గానీ చెప్పాలన్నారు.

గండిపేట, హియాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు పనులు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తామని అన్నారు. 21 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవం పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. నవంబర్‌లోపు మూసీ ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నెల రోజుల్లో మూసీ ప్రాజెక్టు డిజైన్లు సిద్ధమవుతాయని చెప్పారు .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ను... గేమ్ ప్లాన్ తెలుసు

మూసీ నదిని బాగు చేసేవాడు ఒకడొచ్చాడని ప్రజలకు తెలిసింది... నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ను... గేమ్ ప్లాన్‌పై నాకు పూర్తి స్పష్టత ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మూసీ ప్రాజెక్టు పునరుజ్జీవం అంశంపై స్పందించారు. 55 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవమైతే భాగ్యనగరం అద్భుత నగరం అవుతుందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టి తాము భూములు తీసుకునేది లేదని స్పష్టం చేశారు. మూసీ కోసం భూములు ఇచ్చే వారికి వంద శాతం న్యాయం చేస్తామన్నారు. మూసీని ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంటుందని, కానీ బీఆర్ఎస్ ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావడం లేదన్నారు.

అంతర్జాతీయస్థాయి అవగాహన ఉన్న కేటీఆర్‌కు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నుంచి కూడా సలహాలను ఆహ్వానిస్తున్నామన్నారు. మూసీకి సంబంధించి కేటీఆర్‌తో పాటు హరీశ్ రావు, ఈటల రాజేందర్ కూడా తమ ప్రతిపాదనలు పంపించాలన్నారు.

### సీఎం కావాలనే నా కల నెరవేరింది

ముఖ్యమంత్రి కావాలనే తన కల నెరవేరిందని, అంతకుమించిన పెద్ద కలలు మాత్రం తనకు లేవన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్ల అంశాలపై విచారణ జరుగుతుందన్నారు. ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేకుండా పారదర్శకంగా విచారణ ఉంటుందన్నారు. ప్రజలకు మంచి చేయాలని మాత్రమే అనుకుంటున్నామని, కాబట్టి రాజకీయంగా నష్టం జరిగినా తాము సిద్ధంగానే ఉన్నామన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తే తాము అధికారంలోకి వచ్చాక రుణమాఫీ చేశామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు, సంక్షేమ పథకాల అమలు... ఇలా అన్నీ చేస్తున్నామన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

-మొదటిపేజీ తరువాయి

భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.ఆనంతరం

సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని,ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షేడ్యూల్ రూపకల్పన, స్టికర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.

ఆనంతరం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.

ఆనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు.ఆనంతరం

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.

# పోలీసులకు శుభవార్త.. ఆ నిధుల విడుదల

-మొదటిపేజీ తరువాయి

లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను రేవంత్ ప్రభుత్వం భారీ స్థాయిలో విడుదల చేసింది. 182.48 కోట్ల రూపాయల మొత్తాన్ని పోలీస్ సిబ్బందికి మంజూరు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది.

### సకాలంలో అందని ‘సరెండర్’ డబ్బులు

మరోవైపు.. పోలీసు సిబ్బందికి ‘సరెండర్’ డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండగలు... ఇతర ముఖ్యదినాల్లో సైతం పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. దానికోసం వారికి సరెండర్ (ప్రభుత్వ ఉద్యోగుల్లో కొన్ని విభాగాలకు వర్తిస్తుంది) పద్ధతి ద్వారా సెలవులు లేదా డబ్బులు ఇస్తుంటారు. అంటే ప్రతి ఏడాది రెండు సరెండర్‌లు ఉంటాయి. ఒక్కో సరెండర్ ద్వారా 15 రోజుల జీతం అదనంగా ఇస్తుంటారు. వీటిని జనవరి %-% జూలై నెలల్లో అందజేస్తారు. దానికి తోడు వారికి ప్రతి ఏడాది జమయ్యే 30 ఈఎల్స్ (ఎర్న్‌డ్ లీవ్స్)లో 15రోజులకు ఎన్‌క్యాష్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అంటే నవంబర్‌లో 15 రోజుల సెలవులకు సంబంధించి ఎన్‌క్యాష్ చేసుకుంటే వారికి ఆ డబ్బు కూడా ఇస్తారు. అయితే గతేడాది జూలై, నవంబర్, ఈ ఏడాది జనవరికి సంబంధించిన డబ్బులు చాలా మంది పోలీసు సిబ్బందికి అందలేదు.

### బీఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో మూడు సరెండర్స్

పోలీస్ ఉద్యోగం అంటే కత్తిమీద సాములాంటిది. ఎప్పుడు ఏ ఉపద్రవం వస్తుందోనని నిత్యం అలర్ట్‌గా ఉండాలి. ఇతర ఉద్యోగుల మాదిరిగా వీరికి పండగలు, ఆదివారం సెలవులు ఉండవు. నెలలో 30 రోజులూ డ్యూటీలో ఉండాల్సిందే. అందుకే వీరికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా సరెండర్ లీవ్స్ పేరుతో ప్రోత్సాహకం అందిస్తోంది. ఉద్యోగుల సీనియారిటీని బట్టి బేసిక్‌పై సరెండర్స్ ఇస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సరెండర్స్ పెండింగ్‌లో పెట్టింది. పోలీస్ ఉద్యోగులు వాటికోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా వీటిని మంజూరు చేస్తుందన్న ఆశతో పోలీసులు ఎదురుచేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో దాదాపు 3,000 మంది పోలీసులు ఉన్నారు. వీరికి బేసిక్ ప్రకారం మూడు సరెండర్స్ పెండింగ్‌లో ఉండగా, జనవరితో నాలుగో సరెండర్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి తోడు ఆరు నెలలుగా టీఏ, నాలుగేళ్లుగా డీఏలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా ఒక్కో ఉద్యోగికి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు రావాల్సి ఉంది.

### బకాయిల విడుదలపై పోలీసుల హర్షం...

కాగా.. సరెండర్స్ క్రమం తప్పకుండా చెల్లిస్తే పిల్లల చదువులు, వైద్య ఖర్చులకు ఉపయోగపడతాయని చాలామంది పోలీసులు భావిస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు వస్తే తమ అవసరాలకు వాడుకుంటామని బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలందరి చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. అవి వస్తే ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవడానికో, పిల్లలకు ఉన్నత చదువులకో, వాహన కొనుగోళ్లకో ఉపయోగపడతాయని చాలామంది ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సరెండర్స్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రక్రియను ప్రారంభించిందని, తొందరలోనే వచ్చే అవకాశం ఉందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులుగా ఎంపికై ట్రాన్స్‌కో, టెలికాం, ఆర్టీసీ, రవాణా శాఖల్లో పనిచేస్తున్న వారికి సరెండర్స్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తమకూ వస్తాయని పోలీసులు ఆశిస్తున్నారు. ఇప్పుడు సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయడంతో పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీలందరూ కుల గణనలో పాల్గొనేలా చూడాలి : బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



**నిజామాబాద్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల దామాషా ఖరారుకు సంబంధించిన అంశంపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మంగళవారం బహిరంగ విచారణ చేపట్టింది. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్యక్రమం జరిగింది. ఈ విచారణలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ బీసీల అభ్యున్నతి, సంక్షేమంపై సమగ్ర నివేదికను బీసీ కమిషన్ కు అందించింది. రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయించాలని విన్నవించింది. నిజామాబాద్ జిలాల్లో బీసీ భవన్ నిర్మించాలని, బీసీ స్టడీ సర్కిల్‌కు రెండెకరాల స్థలం కేటాయించి సొంత భవనం నిర్మాణం చేయాలని, కాలేజీ హాస్టళ్ల సీట్లను రెట్టింపు చేయాలని, మహాత్మ జ్యోతిబా పూలే, ఛత్రపతి శివాజీ జయంతులకు సెలవు దినం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. సమగ్ర కుల గణన అనంతరం కులాల జనాభా లెక్కలు బహిరంగ పర్చాలని కోరింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ నివేదికను, సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అందించిన సలహాలు, సూచనలను బీసీ కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. సంఘం నివేదికపై ప్రశంశలు కురిపించింది. ప్రస్తుత సమయంలో అతి పెద్ద బీసీ సంఘంగా గుర్తించబడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘంపై గురుతర బాధ్యత ఉందని గుర్తు చేసింది. బీసీ లెక్కలు తేలేలా సంఘం తరపున గ్రామ గ్రామాన చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్(%+. చీఱతీఖఅయిఖఅ%) సూచించారు. బీసీలందరూ కుల గణనలో పాల్గొనేలా చూడాలని, అప్పుడే సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, విద్య రంగాల్లో బీసీల వాటా పెరుగుతుందని చెప్పారు. కమిషన్‌కు వచ్చిన బీసీల లెక్కల ప్రకారమే తాము చర్యలు తీసుకోగలమనే విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు.

### జనాభా గణనలోనే కులగణన చేపట్టాలి

వచ్చే ఏడాది కేంద్రం జాతీయ స్థాయిలో చేపట్టనున్న జనాభా గణనలోనే కులగణన చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. కరోనాతో నాలుగు సంవత్సరాలు ఆలస్యంగా జరిగిందన్నారు. కులగణన చేయాలని ఎన్‌డీఏ ప్రభుత్వంలోని భాగస్వామ్యపక్షాలైన జనతాదళ్, టీడీపీ, అప్నాదల్, రిపబ్లిక్ పార్టీ, జనశక్తి పార్టీలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సైతం కులగణన చేయాలని డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీలు, వామపక్షాలు, దేశంలోని ప్రజా సంఘాలు అన్ని కులగణన చేయాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. దేశంలోని అన్ని పార్టీలు, అన్ని కులాలు కులగణన చేయాలని డిమాండ్ చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు అధిఆకరంలో ఉన్న కర్ణాటక, ఏపీ, తమిళనాడుతో సహా అనేక రాష్ట్రాల్లో కులగణన చేపట్టారన్నారు. మండల కమిషన్‌తో సహా రాష్ట్రస్థాయి 265 బీసీ కమిషన్స్ సైతం కులగణనపై సిఫారసు చేశాయన్నారు. సుప్రీంకోర్టుతో పాటు దాదాపు 20 రాష్ట్రాల హైకోర్టులు కూడా కులగణన చేపట్టాలని తీర్పు చెప్పాయన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నా కేంద్రం అంగీకరించకపోవడం సరికాదన్నారు. దేశంలో 75కోట్ల మంది బీసీల చిరకాల ఆకాంక్ష అన్నారు. కులగణనతో దేశంలో ఏయే కులం జనాభా ఎంత ఉంది? విద్యా ఉద్యోగాల్లో ప్రాతినిథ్యం ఎంత? వారి ఆర్థిక పరిస్థితి ఏంటో తెలుస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కుల గణన అంశంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రైల్వే, ఎల్ఐసీ, బీహెచ్‌ఎల్, బ్యాంకింగ్, రక్షణసంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని ప్రతిపక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్‌లోని 34 రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు డిసెంబర్‌లో జరిగే పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

## జనవరి నుంచి సన్నబియ్యం



-మొదటిపేజీ తరువాయి

వెనకడుగు వేసేది లేదని ఈ ప్రకటనతో మరోమారు నిరూపితమైంది. ఇప్పటికే పేదల స్వంత ఇంటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. మళ్లీ అదే పేదలకు జనవరి నుండి రేషన్ షాపుల ద్వారా, సన్న బియ్యం సరఫరా సాగిస్తామంటూ తాజాగా ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన జారీ చేశారు.రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు, ఒక్కో వ్యక్తికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.20వేల కోట్లతో ధాన్యం సేకరణ లక్ష్యంగా ఎంచుకోగా, ఈ సీజన్ లో 150 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ నిర్ణయంతో పేద ప్రజల మద్దతు కూడగట్టుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా కనిపిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన సమయం నుండి నిరుద్యోగ సమస్యకు శుభం కార్డు వేసే ప్రయత్నాలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. ఇటీవల ఎన్నో ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం, పలు ఉద్యోగాలను కూడా భర్తీ చేసింది. అలాగే వృత్తి విద్యా కోర్సులలో రాణించే వారి కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యం వృత్తి నైపుణ్యత పెంచి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే. అంతేకాదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను కూడా అన్ని జిల్లాలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.ఒకటి కాదు రెండు కాదు.. ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తూ.. తమ కోసం సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకోనుండగా, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీపై మంత్రి కొండా సురేఖ ట్వీట్ చేసి, మా ప్రభుత్వం.. అందరి ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం అంటూ కొనియాడారు.

### హరికృష్ణ, కిదాంబి శ్రీకాంత్ భేటీ

జాతీయ క్రీడలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ చేశారు. మరో రెండేళ్లలో జాతీయ క్రీడలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. త్వరలో బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని ప్రభుత్వం రెడీ చేయనుంది.లేటెస్ట్‌గా మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ పెండ్యాల హరికృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరికృష్ణ తాను గెలుచుకున్న మెడల్‌ను చూపించారు. పోటీల సందర్భంగా ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిని బ్యాడ్మింటన్ ప్లేయర్ పద్మశ్రీ కిదాంబి శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రితో కాసేపు ముచ్చటించారు. ఆటగాళ్లు- ముఖ్యమంత్రి మధ్య స్పోర్ట్స్ యూనివర్సిటీ గురించి చిన్నపాటి చర్చ జరిగినట్టు సమాచారం.

# అసైన్డ్ భూమిలో అక్రమంగా చర్చి నిర్మాణం







**నిర్మాణాన్ని కూల్చివేసిన బిజెపి శ్రేణులు..**
**నిందితులపై నాన్ బెలేబుల్ కేసులు నమోదు.**
**అరెస్టుకు నిరసనగా ఎంపీ రఘునందన్ రావు కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్లో రాత్రంతా ఆందోళన..**
**ఏసిపి పురుషోత్తంరెడ్డితో ఎంపీ వాగ్వాదం..**
**అడిషనల్ సీపీ మల్లారెడ్డి హామీతో ఆందోళన విరమించిన ఎంపీ..**
**సార్లవాడ కూల్చివేత వద్ద పోలీసులు పహారా.**
**రెవెన్యూ,పంచాయతీ రాజ్ అధికారుల విచారణ..**

**సిద్దిపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా కొండపాక మండల తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పరిధిలోని అసైన్డ్ భూములో ఇలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న చర్చిని తొలగించాలని హైందవ కార్యకర్తలు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ పంచాయతీరాజ్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో స్వయంగా రంగంలోకి దిగి బిజెపి శ్రేణులు అక్రమంగా నిర్మిస్తున్న చర్చిని కూల్చి వేశారు.చర్చిని కూల్చివేయడంతో కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సార్లవాడ గ్రామంలో రెండు రోజులుగా తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది.కూల్చివేతలకు పాల్పడ్డ బిజెపి శ్రేణులపై పోలీసులపై అధికారుల ఒత్తిళ్లతో అక్రమ కేసులు బనయించారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్లో రాత్రంతా ఆందోళన నిర్వహించడం వలన పోలీసులకు ఎంపీ వర్గీయులకు మధ్య జరిగిన వాగ్వాదంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం రాత్రి 11 గంటల 20 నిమిషాల నుండి మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల వరకు ఎంపీ రఘునందన్ రావు పోలీస్ స్టేషన్లో బైఠాయించిన జిల్లా యంత్రాంగాన్ని రప్పించారు.డిసిపి మల్లారెడ్డి శాంతి భద్రత పరిరక్షణకు సహకరించాలని ఎంపీని కోరారు. నిబంధనలను అతిక్రమించి కేసులు మోపిన ఎస్సైపై విచారించి శాఖపరమైన చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో రఘునందన్ రావు తన అనుచరులతో కలసి ఆందోళన విరమించారు. గడచిన రెండు రోజులుగా తీవ్ర ఉద్రిక్తలకు దారి తీసిన అంశాలపై పూర్వాపరాలు ఇలాఉన్నాయి. తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సార్లవాడ మధిర గ్రామంలో 130 సర్వే నెంబర్ లో తిరుపతి నరసవ్వ అనే రైతు ప్రభుత్వము ఎకరం అసైన్డ్ భూమిని ఇచ్చింది.అట్టి భూమిలో తన ఐదుగురు కొడుకులకు తలాముడు గుంటల చొప్పున ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం కేటాయించింది చిన్న కుమారుడు రమేష్ తన అవసరాల నిమిత్తం మూడు గుంటల భూమిని మల్లం శ్రీనివాస్ కు విక్రయించారు.అట్టి భూమి హైదరాబాద్ కు చెందిన పాస్టర్ కొనుగోలు చేసినట్లు నరసవ్వ మూడో కుమారుడు నాగరాజు నాలుగో కుమారుడు కిషన్ తెలిపారు. భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా చర్చి నిర్మాణం చేపట్టారు వివరాలు తెలవని వ్యక్తి పేరిట నిర్మాణం పూర్తి దిశకు చేరింది. స్థానిక బిజెపి నాయకుడు అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డికి ఫిర్యాదు చేయగా,చర్చి నిర్మాణం పనులు ఆగలేదు.గ్రామంలో ఇదివరకే రెండు చర్చలు ఉండడం విశేషం 2000 జనాభా కలిగిన గ్రామంలో మూడు చర్చిలు ఏంటి అని అధికారులను ప్రశ్నించిన బిజెపి నాయకులకు సమాధానం చెప్పే వారే లేకపోయారు.నిర్మాణం పూర్తికావచ్చిన అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆగ్రహించిన స్థానిక బిజెపి నాయకులు కూల్చివేతలకు పాల్పడ్డారు.కొండపాక మండలం బిజెపి అధ్యక్షుడు నీల సత్యం తిమ్మారెడ్డిపల్లి అభిలాష్ రెడ్డి సురేందర్ రాజు, సత్తయ్య కొండపాక బిజెపి యువజన విభాగం హరికృష్ణ దమ్మక్క పల్లి గ్రామానికి చెందిన బాలకిషన్, శివారెడ్డి తదితరులు 8 మంది ఆదివారం రాత్రి నిర్మిస్తున్న చర్చిని కొంత భాగం గోడను కూల్చివేశారు. ఈ విషయంపై హైదరాబాద్ కు చెందిన పాస్టర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం నిందితులపై కేసు నమోదు చేసిన కుకునూరుపల్లి ఎస్సై పి శ్రీనివాస్ 8 మందిని అదుపులోకి తీసుకొని నాన్ బైలబుల్ కేసులు నమోదు చేసి,రాత్రి 9 గంటలకు రిమాండుకు పంపించారు.ఉదయం నుండి తమ బిజెపి శ్రేణులపై కేసులు ఎందుకు పెట్టారని ఫోన్ ద్వారా పోలీసులను ఎంపీ రఘునందన్ రావు సంప్రదించారు.సరైన సమాధానం ఇవ్వలేని పోలీసులు దాటవేస్తూ రాత్రి వరకు మభ్యా పెట్టారు. గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డిను సంప్రదించినప్పటికీ సరైన సమాధానం చెప్పలేకపోయారు. పోలీస్ స్టేషన్లో బైఠాయించిన ఎంపీ రఘునందన్ రావు ఆందోళన

### పోలీస్ స్టేషన్లో బెయిల్ మంజూరు చేయాల్సిన సెక్షన్లకు బదులు..

నాన్ బేలబుల్ సెక్షన్లు బాధితులపై పెట్టడంతో పాటు బిజెపి శ్రేణులకు మానసిక బాధకు గురి చేయడంతో పాటు,రిమాండ్ కు పంపించడం ఏంటి అని ఆగ్రహించిన ఎంపీ రఘునందన్ రావు రాత్రి 11 గంటల 20 నిమిషాలకు పోలీస్ స్టేషన్ చేరుకొని ఆందోళన చేపట్టారు.ప్రభుత్వ భూమిలో చర్చ నిర్మించడానికి ఏలాంటి అనుమతులు లేని విషయాన్ని పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారుల దృష్టికి బిజెపి నాయకులు తీసుకు వచ్చారని అన్నారు.సమాధానం చెప్పిన అధికారి యంత్రాంగంపై కినుక వహించిన నాయకులు కూల్చివేయడం తప్పేంటని పోలీసులను ప్రశ్నించారు.కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్కు చేరుకున్న ఏసీబీ పురుషోత్తంరెడ్డి తొగుట సిఐ లతీఫ్ ఖాన్ లతో ఎంపీ తీవ్ర వాగ్వాదానికి దిగారు.బిజెపి నాయకులపై కఠినమైన సెక్షన్లు పెట్టడం వెనుక ఆశ్చర్యం ఏమిటని ప్రశ్నించారు.రిటైర్ ఐపీఎస్ అధికారి ఒత్తిడి మేరకు కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.ప్రభుత్వ భూములను పరిరక్షించాలనుకున్న తమ నాయకుల పై కేసులు బనాయించడం చట్ట వ్యతిరేక చర్యని నిలదీశారు.ఒక దిశలో ఏసీబీ పురుషోత్తం రెడ్డిని పోలీసులు నమోదు చేసిన సెక్షన్లను శిక్షలు ఏమిటి అని వివరాలు అడిగి ఉక్కిరిబిక్కిరి చేశారు. కలెక్టర్ మానూ చౌదరితో ఫోన్లో మాట్లాడిన ఎంపీ గజ్వేల్ ఆర్డీవోకు చర్చి నిర్మించిన ప్రాంతం ప్రభుత్వ భూమిని సాక్షాలతో వివరించిన చర్యలు తీసుకోలేదని నిలదీశారు. తమకు వెంటనే న్యాయం కావాలని లేదంటే ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. సుమారు మూడు గంటల పాటు కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ హై టెన్షన్ నెలకొంది.

### డిసిపి మల్లారెడ్డి చొరవతో ఆందోళన విరమించిన ఎంపీ..

అర్ధరాత్రి కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితి చేయి దాటి పోతుండడంతో జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. సిపి అనురాధ ఆదేశాల మేరకు డిసిపి మల్లారెడ్డి కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ చేరుకున్నారు.ఎంపీ రఘునందన్ రావుతో చర్చలు జరిపి చట్ట ప్రకారము చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎస్సై శ్రీనివాస్ ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసినట్లు నిరూపణ అయితే తనపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీకి హామీ ఇచ్చారు. అప్పటికే బిజెపి నాయకులైన నిందితులు 8 మందిని సిద్దిపేట జిల్లా కోర్టు జస్టిస్ ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. నిందితులు మంగళవారం మధ్యాహ్నం బెయిల్ పై విడుదలయ్యారు.డిసిపి మల్లారెడ్డి ఇచ్చిన హామీతో సంతృప్తి చెందిన ఎంపీ రఘునందన్ రావు ఆందోళన విరమించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.బిజెపి నాయకులను, హైందవ పరిరక్షకులను కావాలని భయభ్రాంతులకు గురిచేసి ఇక్కట్ల పాలు చేసిన ఎస్ఐ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై నమోదైన కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామని తెలిపారు.

### రెవిన్యూ అధికారుల విచారణ..

ఇదిలా ఉండగా మంగళవారము సార్లవాడ వివాదాస్పద ప్రదేశంలో పోలీసు బెటాలియన్ తో పాటు కుకునూరుపల్లె పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ కాసారు.మరోవైపు తహసిల్దార్ దిలీప్ నాయక్ ఆదేశాల మేరకు ఆర్ఐ బాలకిషన్ విచారణ చేపట్టారు.131 సర్వే నెంబరు ప్రభుత్వ భూమి అని నిర్ధారించి అమ్మడము ,కొనుగోలు చేయడము చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.నివేదిక రూపొందించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిలో అనుమతి లేని చర్చి నిర్మాణాన్ని తొలగిస్తామని తెలిపారు.

### చర్చి నిర్మాణానికి అనుమతులు లేవు పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి.

మరోవైపు పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డిని వివరణ కోరగా తమ కార్యాలయంలో చర్చి నిర్మాణం కోసం ఏ వ్యక్తి లిఖితపూర్వక అనుమతి కూరలేదని స్పష్టం చేశారు.తాను ఎలాంటి అనుమతి పత్రం మంజూరు చేయలేదన్నారు. గ్రామానికి చివరగా వ్యవసాయ భావుల వద్ద నిర్మాణం జరుగుతుండడంతో చర్చి నిర్మాణం తన దృష్టికి రాలేదన్నారు. చర్చి నిర్మాణాన్ని ఆపాల్సిందిగా తనకు ఎవరూ ఫిర్యాదు చేయ లేదని సమాధానం ఇచ్చారు. ఇదిలా ఉండగా డిసిపి మల్లారెడ్డి మాట్లాడుతూ... సున్నితమైన అంశమైనందున ఇరు వర్గాలకు చెందిన వారు సంయమనం పాటించాలని కోరారు.రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నివేదిక ఆధారంగా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పెండింగ్ బిల్లులకు మోక్షమెప్పుడు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల నుంచి ఆర్థిక శాఖకు వస్తున్న బిల్లులకు సొమ్ము విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుంది. పలు రకాల అభివృద్ధి పనులకు సంబంధించిన వాటితో పాటు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన డబ్బులు విడుదల కావడం లేదు. ఉద్యోగులు పెట్టుకునే సరెండర్ లీవ్, వైద్య ఖర్చులు, జిపిఎఫ్ రుణాలు, పొదుపు నిధులు తదితర బిల్లులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. అంతేకాదు వాళ్లు పొదుపు చేసుకున్న డబ్బులను కూడా వారి అత్యవసరాలకు పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు, ఆపత్కాలంలో వైద్య ఖర్చులకు ఉపయోగపడా ల్సిన పొదుపు బిల్లులు కూడా విడుదల కావడం లేదు. ఇప్పటికైనా వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తూ ఉద్యోగులకు, కాంట్రాక్టర్లకు, ప్రధానంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డిఏలు, పీఆర్సిని ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సి వుంది. ఇదే మెరుగైన ప్రజాపాలనకు ప్రతీకగా నిలుస్తోంది. గత డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొత్తం పెండిం గ్ బిల్లులు రూ. 40 వేల కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు శాసనసభకు తెలిపింది. వీటిలో రూ. 10 లక్షల లోపు ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కనీసం రూ. లక్ష కూడా చాలాకాలంగా మంజూరు కావడం లేదని పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలతో పాటు కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఒక శాఖ నుంచి బిల్లులకు ఆమోదం తెలిపి తర్వాత "టోకెన్ నెంబర్" ఇచ్చి ఆన్‌లైన్‌లో ఆర్థిక శాఖకు పంపుతున్నారు. అక్కడ వాటిని పరిశీలించి సదరు టోకెన్ల నిధులు విడుదల కోసం ఖజానా శాఖకు అనుమతివ్వాలి. గతంలో ఉద్యోగుల చిన్నపాటి బిల్లుల టోకెన్లకు నేరుగా ఖజానా శాఖనే నిధులు విడుదల చేసేది. గత ప్రభుత్వ కాలం నుంచి నిధుల కొరత వల్ల ప్రతి టోకెన్ సచివాలయంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి ఉండాలని నిబంధన పెట్టింది. దీంతో లక్షల సంఖ్యల్లో బిల్లులు పోగ య్యాయి. ఉద్యోగులు, కాంట్రాక్టర్లు తమ నిధులు విడుదల చేయాలని



ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ఆర్థిక శాఖకు వచ్చి విన్నవిస్తున్నా రు. వీరికి సమా ధానం చెప్పలేక అక్కడి ఉద్యోగులు కూడా ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఆదాయం, వ్యయాల మధ్య అంతరం, అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇది వారి పాలిట శాపంగా మారింది. చిన్న చిన్న బిల్లులు సైతం ఏడాది నుంచి పెండింగ్లో ఉన్నాయి. ఎందుకింత జాప్యం? రాష్ట్ర ప్రభుత్వానికి నెలనెలా వస్తున్న ఆదాయంలో తప్పనిసరిగా చెల్లించాల్సిన జీతభత్యాలు, పెన్షన్లు, పాత బకాయిలకు అసలు వడ్డీల చెల్లింపులు, సంక్షేమ పథకాల రాయితీల వంటి వాటికి తొలుత విడుదల చేస్తుంది. ఇంకా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతా క్రమంలో ఇస్తుంది. ఇవన్నీ దాటుకొని పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలంటే నిధుల కొరత ఏర్పడుతుంది. అంచనాలకు తగ్గట్టుగా రావడం లేదు. ఉదాహరణకు గత ఆర్థిక సంవత్సరం 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో పన్నుల ద్వారా రూ.1.52 లక్షల కోట్లు వస్తుందని అంచనా వేస్తే, రూ.17 వేల కోట్లు తక్కువగా వచ్చింది. కేంద్రం నుంచి ఆర్థిక సాయం కింద గ్రాంట్లుగా రూ.41.209 కోట్లు వస్తాయని భావిస్తే, అందులో 9.729 కోట్లు మాత్రమే వచ్చాయని కాగ్ ఆడిట్‌లో తేలింది. ఈ ఏడాది కూడా ఆదాయం అంత మెరుగ్గా ఏమీ లేదు. ఈ క్రమంలో భారీగా పోగుబడిన పెండింగ్ బిల్లు లను వెంటనే మంజూరు చేయలేని పరిస్థితిలో ఉన్నట్లు ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ విష యంపై ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రిని పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, గుత్తేదారులు విన్నవించారు. అయినా ఇప్పటివరకు చిన్న చిన్న బిల్లులు విడుదల చేయడం ఆచరణలో అమలవడం లేదు. ఉద్యోగుల జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్మెంట్ వేతనాలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండి నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాదు గత ప్రభుత్వ హయాంలో నెల గడిచి 15 రోజులైనా కూడా జీతాలు అందక ఉద్యోగులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్నారు. సర్పంచులు, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించక ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

## సంపాదకీయం

# టపాసుల పట్ల అవగాహన ఏదీ?

టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం. లోనే వెదురు (బాంబూ) టపాకాయలు వాడినట్లు ఆధారాలు ఉన్నాయి. దాన్ని చైనా బాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కని పెట్టేంత వరకు వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్ పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్ ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. దీని తరువాత చేసేవారు అందుకే టపాసులకు బాజు పేరు స్దిరపడి పాయింది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి. మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించివుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70% శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవు తున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16 సం.లోపు వారు 30% మంది వున్నారు. అందులో 90% మంది ఆడ పిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేక పోతున్నారు. 1991లో శివకాశిలో ఓ ఫ్యాకల్టీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7 మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయ పడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగి వుంటాయి. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసీబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాట కూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాట కూడదు. కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడు తున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్ళుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చ కూడదు. ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్ లను వాడి టపాకాయలను వెలిగించ కూడదు. శానిటైజర్ లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్ లను వాడక పోవడం మంచిది. టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా చదివి పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండు గడ్డి, పూరి గుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చ కూడదు. టపాకాయలను కాల్చి వాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకర పువ్వులను, టపాకాయలను వేయడం మంచిది. బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గరే ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్లు పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరు పోయరాదు. తర్వాత ధారగా పోయాలి లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించ డానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టు కట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శు భ్రం చేయాలి.టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావర ణానికి ప్రమాద కారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు. వెలుగులు నింపే దీపాలతో దీపావళి చేసుకుందాం. పర్యావరణ పరిరక్షణ దీపావళిని జరుపుకుందాం.

# మండలానికి వందమంది క్రియాశీల సభ్యత్వం తీసుకునేలా చూడాలి





కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**కామారెడ్డి,అక్టోబర్29(సూర్యరేఖ)** వందమందిని భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేర్చిన వారు క్రియాశీల సభ్యులుగా అర్హులని కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అరుణతార అధ్యక్షతన మంగళవారం భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ...సెప్టెంబరు రెండో తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం గత రెండు నెలలుగా నిర్వీరులమ్మగా కొనసాగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో విస్తృతంగా క్రియాశీల సభ్యత్వం చేపట్టాలని వంద మందిని బిజెపిలో సభ్యులుగా చేర్చిన వారు క్రియాశీల సభ్యులుగా అర్హులని ఎమ్మెల్యే అన్నారు. 100 మందిని సభ్యులుగా చేర్చిన వారు 100 రూపాయలు ఆన్లైన్ లో నమో యాప్ లో చెల్లించి క్రియాశీల సభ్యులుగా చేరాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు క్రియాశీల సభ్యత్వం అందజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా సభ్యత్వం ప్రభరి భాస్కర్ మాట్లాడుతూ...జిల్లాలో మండలానికి వందమంది క్రియాశీల సభ్యత్వం తీసుకునేలా చూడాలని పార్టీలో బూతు అధ్యక్షులు నుండి జాతీయ అధ్యక్షుడు వరకు అందరూ క్రియాశీల సభ్యత్వం తీసుకుంటారని క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా ప్రతి ఒక్కరూ క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలన్నారు. కార్యక్రమం అనంతరం కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్,క్రియాశీల సభ్యులుగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు అరుణతార,సభ్యత్వం ప్రబారి ఆలే భాస్కర్ చేతుల మీదుగా క్రియాశీల సభ్యత్వం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి. ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు విపుల్ జాన్,రెడ్సన్ స్కూల్ అధినేత బాపురెడ్డి, భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు కాసర్ల శ్రీనివాస్,మోటూరు శ్రీకాంత్ గుప్తాతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్మెడలో కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**నిజాంపేట, అక్టోబర్29 (సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం రామయంపేట సొసైటీ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు రైతులు ధాన్యాన్ని



మ్యాచర్ వచ్చే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బాజా చంద్రం,తాజా మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బాల్ రెడ్డి,ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, ఆలయ కమిటీ చెర్మెన్ రాంరెడ్డి,నంద్యాల మోహన్ రెడ్డి, బాజా గౌరయ్య,సంగెపు నారాయణ,కాకి రాజయ్య, బజా రమేష్,నంద్యాల యాదవ రెడ్డి,సిబ్బంది శ్రీనివాస్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో క్రీడా ప్రతిభను చాటాలి

**క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి..**
**ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి..**
**ఎస్సై చైతన్య కుమార్**

**చేగుంట,అక్టోబర్29(సూర్యరేఖ)** ప్రతి క్రీడాకారుడు అంకిత భావంతో రాణించి రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలని ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. చేగుంట మండల కేంద్రంలో సిసిఎల్ 3 టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి ప్రముఖ సంఘ సేవ కర్త అయిత పరంజ్యోతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ టోర్నమెంట్లో మొత్తం పది టీంలు పాల్గొన్నాయి. ఇందులో రెండు టీములు ఫైనల్ కు చేరుకోగా అందులో మొదటి బహుమతి రైజర్ క్రికెట్ టీం,వడియారం టీమ్ లు గెలుపొందగా రెండో బహుమతి డిష్ రాజు టీం గెలుపొందింది. మొదటి బహుమతిగా రూ. 30 వేలు,రెండవ బహుమతిగా రూ. 20 వేలు,కన్సోలేషన్ బహుమతి రూ. 5 వేల నగదుని అయిత పరంజ్యోతి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై




చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ. గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడల్లో గెలుపు కంటే,క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమని సూచించారు. క్రీడాకారులను భారీ ఎత్తున ప్రోత్సహించేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# సేవా కార్యక్రమాలు మరింతగా పెంచాలి

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన..**
**ఎంఆర్ఎస్ యువసేన అధ్యక్షుడు మన్నె సాయి చరణ్..**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ..**
**సాయి చరణ్ కు ఎల్లవేళలా నా ఆశీస్సులు ఉంటాయి మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**కొల్చారం,అక్టోబర్ 29(సూర్యరేఖ)** కొల్చారం మండలం నే కాకుండా నర్సాపూర్ నియోజకవర్గంలో, అందోల్ నియోజక వర్గంలో ప్రజల్లో మంచి సేవా కార్యక్రమాలను మరింతగా పెంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ఎంఎస్ఆర్ యువసేన అధ్యక్షులు మన్నె సాయి చరణ్ కు సూచించినట్లు తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయిపేట గ్రామానికి చెందిన మన్నె సాయిచరణ్ ఎంఎస్ఆర్ యువసేన ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. తన యువసేన ద్వారా ఇటీవల పలు గ్రామాలలో శ్రీ దుర్గా భవాని మాత విగ్రహాలను విరాళాలు ఇప్పించారు. అలాగే దుర్గామాత మంటపాల నిర్మాణానికి ఆర్థిక సహాయం కూడా అందజేశారు. అలాగే నిరుపేద కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే వారికి ఆర్థిక సాయం కూడా సాయి చరణ్ అందజేస్తున్నారు. దేశ నాయకుల విగ్రహాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా మంత్రి పిలుపుమేరకు ఎంఎస్ఆర్ యువసేన అధ్యక్షులు మన్నె సాయిచరణ్ సంగారెడ్డిలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో మంగళవారం



మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు, భవిష్యత్తులో



మంచి స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను సాయి చరణ్ కు నా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారని సాయి చరణ్ అన్నారు.

## దీపావళి టపాసుల దుకాణం ఏర్పాటు..



**నిజాంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీ మణికంఠ క్రాకర్స్ వారి ఆధ్వర్యంలో టపాసుల దుకాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండల ప్రజలకు ముందస్తుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మండల కేంద్రంలో శ్రీ మణికంఠ క్రాకర్స్ వారి ఆధ్వర్యంలో టపాసుల దుకాణం ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. తక్కువ ధరకు నాణ్యమైన టపాసులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంట రాకేష్,బచ్చు శివ,దీక్షిత్ గౌడ్, అరుణ్,ఉదయ్ గౌడ్,సాయి,నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేందర్ తండ్రి మరణించడంతో బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి,వారి కుటుంబ సభ్యుల పరమార్శించారు. అలాగే మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్,కు రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నస్కల్ గ్రామానికి చెందిన మెట్టు బాలరాజ్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు అందె కొండల్ రెడ్డి,బాపురెడ్డి,మాజీ సర్పంచులు సంగు స్వామి,గోపరి నర్సింలు,తాజా మాజీ ఎంపీటీసీలు నంద్యాల బాల్ రెడ్డి,కిష్టాగౌడ్, చింతల స్వామి,రెడ్డిశెట్టి రవీందర్,మావురం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో దీపావళి లక్ష్మీ పూజలు..



**మెహదీపట్నం,అక్టోబర్29** మెహదీపట్నం నానల్ చౌరస్తాలోని సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో దీపావళి లక్ష్మీ పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యుత్ ఆర్ఆర్ జోన్ సిజిఎం పాండ్యా నాయక్,ఎస్ఈ చంద్రశేఖర్,అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,ఎస్ఏఓ అంజయ్య,డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) దామోదర్ రావు,బిక్షపతి,సైబర్ సిటీ సర్కిల్ ఎస్ఏఓ రవికుమార్,ఏవోలు మురళి గౌడ్, మనోహర్,అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య, ఏడిఈ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా మెంచు నగేష్ బాధ్యతలు స్వీకరణ..

**అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి కృషి చేస్తా...**
**అదనపు కలెక్టర్ మెంచు నగేష్**



**కొల్చారం,అక్టోబర్29(సూర్యరేఖ)** మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన మెంచునగేష్ మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ మాట్లాడుతూ...జిల్లా సమర్థవంతమైన పాలనలో కలెక్టర్ సూచనలు, సలహాలు పాటిస్తూ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నర్సాపూర్ ఆర్డీఓ గా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మెంచు నగేష్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పూల బొకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి యాజమాన్యం రిటైర్డ్ కార్మికులకు రూ.20 లక్షల గ్రా డ్యూటీ చెల్లించాలి





**బెల్లంపల్లి,అక్టోబర్ 29(సూర్యరేఖ)** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్,శ్రీరాంపూర్ గెస్ట్ హౌస్ కు వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సింగరేణి రిటైర్డ్ కార్మికుల గ్రా డ్యూటీ విషయమై సింగరేణి కాలరీస్ లెవెల్ యూనియన్ టిఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శ జేఏసీ కార్మిక సంఘాలు మాట్లాడడం జరిగింది. అలాగే డబ్ల్యూ సిఎల్ లో మన కార్మికులు 1.1.2017 నుండి 2వ తేదీ 2018 వరకు మన గ్రాడ్యుటి విషయంపై కోర్టులో కేసు వేసినారు. అయితే కోర్టు తీర్పు ప్రకారంగా 2016 జనవరి నుండి ఇవ్వాలని తీర్పు ఇచ్చింది.కానీ దాని ఆధారంగా 1.1.2017 సింగరేణిలో అధికారులకు రూ.10 లక్షల గ్రాడ్యుటిపై సీలింగ్ తీసివేసి అధికారులకు రూ.20 లక్షల గ్రాడ్యుటి చెల్లిస్తున్నారు.ఢిల్లీ హైకోర్టు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సింగరేణిలో కూడా 3,816 మంది రిటైర్డ్ కార్మికులకు కూడా గ్రాడ్యుటీ రూ.20 లక్షల గ్రాడ్యుటి చెల్లించాలని అలాగే 2023 -24 సంవత్సరం దిగిపోయిన కార్మికులకు లాభాల వాటా,దీపావళి బోనస్ తరిమినల్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మేనేజింగ్ డైరెక్టర్ స్పందిస్తూ మీ సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా న్యాయం చేస్తానని, టిఎన్ టి యు సి.జేఏసీ.నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో దీపావళి పండుగ సంబరాలు..



**నిజాంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో విద్యార్థులచే ముందస్తుగా దీపావళి పండుగ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పాఠశాలలో దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులచే మట్టి ప్రమిదలతో దీపాలను అలంకరించామని తెలంగాణ సాంప్రదాయ పద్ధతుల్లో పండుగ వేడుకలు విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,రాజేందర్,బాల్ లక్ష్మి,ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ బాధితులకు అందజేసిన ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి..



**నిజాంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన పెంజర్ల చంద్రం రెండు నెలల క్రితం తిప్పనగుల్ల గ్రామము నుండి కల్వకుంటకు వెళుతుండగా మార్గమధ్యంలో తన మొబైల్ ఫోన్ పోడగొట్టుకోవడం జరిగింది.అలాగే చల్మెడ గ్రామానికి చెందిన కోతి పరుశరాములు ఫోన్ దొంగలించడం జరిగింది. ఇరువురి ఫోన్ల కొరకై నిజాంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు సిఈఐఆర్ వెబ్సైట్ ద్వారా మొబైల్ ఫోన్ వెతికి మంగళవారం సంబంధిత బాధితులకు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,మొబైల్ ఫోన్ లను అందజేశామన్నారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకున్నట్లయితే సీఈఐఆర్ యాప్ ద్వారా పోయిన మొబైల్ ను ట్రాక్ చేసి తిరిగి పొందవచ్చున్నారు.

## అన్నదమ్ముల ఇరువురిపై కేసు నమోదు..




**నిజాంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బత్తుల శ్రీరాములు, బత్తుల అర్జున్,బత్తుల వెంకటేశం,ముగ్గురు అన్నదమ్ములు సోమవారం రాత్రి భూత గాదాలలో గొడవ పడి ఒకరినొకరు కట్టలతో కొట్టుకోవడంతో శ్రీరాములు, అర్జున్, లకు తీవ్ర గాయాలయ్యాయి.బత్తుల లక్ష్మీ ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురి అన్నదమ్ములపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,పేర్కొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి విద్యుత్ లైన్ ఏర్పాటుకు కృషి చేసిన

**ఎమ్మెల్యే రోహిత్ రావు**



**నిజాంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావుకు విన్నవించగా సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించి వెంటనే కరెంటు అధికారులతో మాట్లాడి ఆలయ నిర్మాణానికి విద్యుత్ లైన్ ఇవ్వడం జరిగింది.దీనికి సహకరించిన ఎమ్మెల్యేకు అయ్యప్ప సేవాసమితి సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి,శానిటేషన్,మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలి..

**మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత**



**బెల్లంపల్లి,అక్టోబర్ 29(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదేశాలనుసారం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాసరావు, అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్ మాట్లాడుతూ.పట్టణంలో ప్రజలకు ఏ విధమైన సమస్య రాకుండా శానిటేషన్ సమస్యలేకుండా, మంచినీటి కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్ అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## ఉద్యాన వర్సిటీ నూతన వీసీగా రాజిరెడ్డి

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 29**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ నూతన ఉపకులపతిగా నియమితులైన రాజిరెడ్డికి రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు వీసీకి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనిల్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సంగారెడ్డి,రాకేష్, సాయికిరణ్,ఇతర విద్యార్థులు,పలు సమస్యలపై వీసీతో చర్చించారు.ఈ మేరకు వీసీ సానుకూలంగా స్పందించారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి..



**నిజాంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో బైకు కారు ఢీకొని విద్యార్థి మృతి చెందాడు.వివరాలలోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపేట మండల పరిధిలో జెడ్ చెరువు తాండాకు చెందిన రమావత్ శత్రు,ఒక కుమారుడు అర్జున్(13) కామారెడ్డి జిల్లాలోని గాంధారిలో గిరిజన వసతి గృహంలో చదువుకుంటున్నాడు. సెలవులు రావడంతో తన తండ్రి శత్రు వసతి గృహానికి వెళ్లి ఇంటికి తీసుక వస్తున్న క్రమంలో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుకుంటున్న క్రమంలో మృత్యువు వెంటాడి కారు రూపంలో బైక్ ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందాడు.

# బీడీ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడిగా నాగారపు ఎల్లయ్య







**కామారెడ్డి,అక్టోబర్ 29(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర బహుజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగారపు ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధ రాములు తెలిపారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు సిద్ధిరాములు తెలిపారు.బీడీ కార్మిక సమస్యలపై 30 ఏళ్లుగా ఆయన నిరంతర పోరాటం చేస్తున్నారని,ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు సిద్ధిరాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ భూ ఉల జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.జగదీష్ రాష్ట్ర కోశాధికారి ఎస్ డి.సయ్యద్, వేణుతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో కష్టపడి పని చేసే వారికి అండగా ఉంటాం

**బుక్క వేణుగోపాల్**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 29 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసే వారికి అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బుద్వేల్ లో స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు కొరని బిక్షపతి,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో స్థానిక పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి వారి చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనినవని వ్యాఖ్యానించారు.బీజేపీ పార్టీ తరపున వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,బీజేపీ సిద్దిపేట ఇంచార్జ్ అంజన్ కుమార్,బీజేపీ జిల్లా కార్యదర్శి వై. శ్రీధర్, బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, సత్యనారాయణ ముదిరాజ్,రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాబురావు, విజయ్,రాకేష్ గౌడ్,బాలకృష్ణ,బాలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు నివాళులర్పించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



**రాజేంద్రనగర్,అక్టోబర్ 29** భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు ఆధ్వర్యంలో పార్టీ ముద్దు బిడ్డలు దళిత మోర్చా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కోరని బిక్షపతి,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ లు ఈ నెలలో అకాల మృత్యు చెందిన సందర్భంగా వారికి బుద్వేల్ శివాంజనేయ స్వామి గుడిదగారా సంతాప సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి ఇరు కుటుంబ సభ్యులు విచ్చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ. బిక్షపతి,శ్రీనివాస్ గౌడ్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ముఖ్యంగా శ్రీనివాస్ గౌడ్ చేసిన సేవలు మర్చిపోలేనివి అని,పార్టీ మంచి కార్యకర్తలను కోల్పోయిందని శ్రీనివాస్ గౌడ్ లాంటి కార్యకర్తలు కోల్పోవడం పార్టీకి ఎంతో నష్టం అని వ్యాఖ్యానించారు. పార్టీ వారి కుటుంబాలను అన్ని విధములుగా ఆదుకుంటుందని,అలాగే వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాధించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంజాన్ కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి,నారగూడెం మల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి,బొక్క బాల్ రెడ్డి,ఎం.కొమురయ్య మల్లేష్ యాదవ్,మౌంద్ర సంగీత,గౌరీ శంకర్,కోరని సదానందం, డి. సత్యనారాయణ ముదిరాజ్,లోహిత్ రెడ్డి కుమార్, వెంకటేష్,చంద్ర మౌళి,సాబాద విజయ కుమార్, విక్రమ్ చారి,కోరని క్రాంతి,బండారి బాలకృష్ణ,సందీప్ ముదిరాజ్, రాకేష్ గౌడ్,రాఘవేంద్రచారి,మల్లేష్ చారి, జి.పద్మావతి రాజ్ కుమార్,శత్రజ్ఞ పాల్గొన్నారు.

# కుకునూర్ పల్లి ఐటిఐలో స్నాతకోత్సవం..

సిద్దిపేట,అక్టోబర్29(సూర్యరేఖ) సిద్దిపేట జిల్లా కుకునూర్పల్లి మండల కేంద్రంలోని ఐటిఐ కాలేజీ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐటిఐ కుకునూర్పల్లి నందు ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు,ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన వారికి దృవ పత్ర ప్రదానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రాంతీయ ఉప సంచాలకులు సీతా రాములుతో పాటు జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ గణేష్ రామ్ హాజరై ప్రసంగించారు.విశ్వ కర్మ యోజనలో భాగంగా శిక్షణ పూర్తి చేసిన వారు,బ్యాంక్ ద్వార ఏ విధంగా లోను పొందాలోఎస్ బి ఐ అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జియో ఫైబర్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి శ్రీ సంతోష్, ఉత్తీర్ణులైన విద్యార్థులకు వారి వద్ద ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.వెంకట్ రమణ మాట్లాడుతూ...మా ఐటిఐ కాలేజీ ఉపాదే ద్యేయంగా పనిచేస్తుందన్నారు.ఐటిఐ,ఏటిసిలలో దరఖాస్తు చేసుకొనుటకు రేపే చివరి తేదీ అని,ఇంకా 30 సీట్లు ఏటిసి కోర్సులలో 50




సీట్లు,ఐటీఐ కోర్సులలో ఖాళీ ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ రామానుజ,దుబ్బాక ప్రిన్సిపాల్ కనకయ్య,ఐటిఐ శిక్షణ అధికారి సత్యనారాయణ,ఆర్ డి డి శిక్షణ అధికారి వేంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

సంద్రుగు శ్రీకాంత్..



చేగుంట,అక్టోబర్29(సూర్యరేఖ) మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో డాక్టర్ నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసింది.ఈ విషయం తెలుసుకున్న అనంతసాగర్ గ్రామానికి చెందిన చందా యాదగిరి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఓదార్చారు.వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శంకరయ్య,బిక్షపతి,చౌడం రాజు,బి.స్వామి,నర్సింలు, రాధాకృష్ణ, మహేష్,తలారి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సన్నీ రెడ్డి

రాజేంద్రనగర్,అక్టోబర్ 28

శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సదాల సన్నీ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు మంగళవారం యూత్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామ పెద్దల సమక్షంలో సదాల సన్నీ రెడ్డిని యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా పిట్టల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మల్లెల సూర్యచరణ్ రెడ్డి, కోశాధికారిగా పడమటి త్రిభువన్ రెడ్డి,సహాయ కోశాధికారిగా నిశాంత్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా సాంబ జగదీష్ యాదవ్,జెల్లా మనోజ్ యాదవ్, సదాల సాయిరాంరెడ్డి, రామోజీరావు, పిట్టల సాయి ముదిరాజ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సదాల సన్నీ రెడ్డి మాట్లాడుతూ...శివరాంపల్లి అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేసి శివరాంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.శివరాంపల్లి లో జరిగే పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## టోరి సూపర్ మందుపై రైతులకు అవగాహన కలిపించన మెదక్ సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి

చేగుంట,అక్టోబర్29(సూర్యరేఖ) మెదక్ జిల్లా చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో ఐ.ఐ.ఎల్ కంపెనీ నూతనంగా ఉత్పాదన అయిన టోరి సూపర్ మందును మెదక్ సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మొక్కజొన్నలో ప్రధాన సమస్యగా ఉన్న గడ్డి జాతి మొక్కలను టోరి సూపర్ మందు ఇతర మందుల కంటే సమర్థవంతంగా నివారిస్తుందని,ఈ మందు పిచికారి చేసిన మూడు రోజుల నుండి కలుపు మొక్కలపై ప్రభావం చూపుతోందన్నారు.ఈ మందును నీటిలో మిశ్రమం చేయడం సులభతరమని, ఎకరానికి 600 గ్రాములు మోతాదు వాడవలెను అని సూచించారు. మొక్కజొన్న వేసిన రైతులు కలుపు మొక్కల నివారణకు టోరి సూపర్ ని ఉపయోగించి అధిక దిగుబడులు



పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మధుసూదన్ రెడ్డి,కొమురయ్య, నర్సింలు,ఎల్లం డీలర్ శ్రీకాంత్,మల్లికార్జున అగ్రో కెమికల్స్ ఫీల్డ్ స్టాప్ మధు,తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సన్నీ రెడ్డి



రాజేంద్రనగర్,అక్టోబర్ 28 శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సదాల సన్నీ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు మంగళవారం యూత్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామ పెద్దల సమక్షంలో సదాల సన్నీ రెడ్డిని యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రకటించారు.ఉపాధ్యక్షుడిగా పిట్టల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మల్లెల సూర్యచరణ్ రెడ్డి, కోశాధికారిగా పడమటి త్రిభువన్ రెడ్డి,సహాయ కోశాధికారిగా నిశాంత్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా సాంబ జగదీష్ యాదవ్,జెల్లా మనోజ్ యాదవ్, సదాల సాయిరాంరెడ్డి,రామోజీరావు,పిట్టల సాయి ముదిరాజ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సదాల సన్నీ రెడ్డి మాట్లాడుతూ...శివరాంపల్లి అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేసి శివరాంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. శివరాంపల్లి లో జరిగే పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కామారెడ్డిలో దాన్వాంతరి జయంతి వేడుకలు..



కామారెడ్డి,అక్టోబర్ 29(సూర్యరేఖ) కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయిలో మంగళవారం దాన్వాంతరి జయంతి సందర్భంగా పిఎపి అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులంగం మోహన్,జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకిషన్ గౌడ్,జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, కోశాధికారి నర్సింలు,ఉపాధ్యక్షుడు విఠల్, శివారెడ్డి, శివ దయాన్,సంజీవరెడ్డి, చంద్రశేఖర్, గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు

## భూగర్భ జలాలపై అవగాహన సదస్సు

చేగుంట,అక్టోబర్29 (సూర్యరేఖ) మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో భూగర్భ జలశాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు,ఈజీఎస్ సిబ్బంది,ఐకెపి సిబ్బందికి, భూగర్భ జలాల నిర్వహణ వాటి పెంపుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం ఎంపీడీఓ చిన్నారెడ్డి,భూగర్భ జలశాఖ జిల్లా అధికారి సతీష్ లు మాట్లాడుతూ...నీరు మానవ మనుగడకు ఎంతో ముఖ్యమని భూగర్భ జలాలను పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకునే విధంగా చూసుకోవాలని వారు తెలిపారు. నీరు వృధా పోకుండా చూసుకోవాలని భూగర్భ జలాలు పెరగాలంటే నీరు భూగర్భంలో వెళ్లే విధంగా చూడాలని వారు సూచించారు.గ్రామాలలో నీరు వృధా పోతే గ్రామ పంచాయతీలకు రెండు రకాలుగా నష్టం జరుగుతుందని,




ఒకటి కరెంట్ బిల్లు ఎక్కువ రావడంతో పాటు రెండవది మోటార్లు తొందరగా పాడవుతాయని నీరు అవసరం లేకపోతే నీరు వృధా పోకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి,భూగర్భ జల శాఖ జిల్లా అధికారి సతీష్,జిల్లా జియోలాజిస్ట్ లావణ్య, ఏపీవో శ్వేత,ఏపిఎం లక్ష్మీనరసమ్మ,ఎంపీఓ ప్రశాంత్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్.



సిద్దిపేట,అక్టోబర్29(సూర్యరేఖ) సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా అబ్దుల్ హమీద్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదాలో హైదరాబాద్ లోని ఎలక్షన్ సిఈఓ కార్యాలయంలో పనిచేసి బదిలీపై జిల్లాకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా జిల్లా పై పూర్తిగా అవగాహన తెచ్చుకొని జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు సమర్థవంతంగా అందేలా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఇక్కడ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లాకు బదిలీ పైన వెళ్ళారు.

## శ్రీధర్ గుప్తా రైస్ మిల్ వేలంపాట వాయిదా...

కొల్చారం తాహసిల్దార్ గఫర్ మియా.



కొల్చారం,అక్టోబర్29(సూర్యరేఖ) కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న పైడి శ్రీధర్ గుప్తా రైస్ మిల్, వ్యవసాయతర భూములను మంగళవారం బహిరంగ వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాటకు బిడ్డార్స్ రాకపోవడంతో వేలంపాట వాయిదా వేసినట్లు తాహసిల్దార్ గఫర్ మియా తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పైడి శ్రీధర్ గుప్తకి సంబంధించిన రైస్ మిల్ వ్యవసాయ తర భూములను బహిరంగ వేలం నిర్వహించారు.వారం రోజుల నుండి పత్రిక ప్రకటన చేసి మంగళవారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించగా నలుగురు బిడ్డార్స్ వేలం పాటలో పాల్గొన్నారు.రైస్ మిల్ కు సంబంధించిన అనుమతులు సరిగా లేకపోవడంతో పాటు అందులో ఉన్నటువంటి మిషనరీ శ్రీధర్ గుప్తా పేరుపై లేకపోవడంతో వేలంపాటలో పాల్గొన్న బిడ్డార్స్ వెనుతిరిగి వెళ్లిపోయినట్లు తాహసిల్దార్ గఫర్ మియా తెలిపారు.మళ్లీ ఎప్పుడు వేలంపాట నిర్వహించేది జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించబడుతుందని తాహసిల్దార్ గఫర్ మియా తెలిపారు.

## శంషాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధికి ప్రత్యేక చొరవ






ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్


శంషాబాద్,అక్టోబర్ 29 శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి చొరవతో పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ సుష్మా మహేందర్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రూ.5 కోట్ల పనుల ప్రతిపాధనలకు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీ కౌన్సిల్ హాయంలో శంషాబాద్ మున్సిపాలిటీకి ప్రభుత్వం నుంచి ఎన్నో నిధులు రాబట్టి కౌన్సిల్ అభివృద్ధి పరుచుకున్నామని,ప్రస్తుతం కౌన్సిల్ సమావేశంలో కూడా రూ.5 కోట్ల పనుల ప్రతిపాదనలు ఆమోదించుకున్నామని తెలిపారు.ప్రతి వార్డులో పనుల ప్రాతినిధ్యాన్ని బట్టి పనులు చేసుకున్నామని, రాబోయే కాలంలో కూడా ఇలాగే సంఘటితంగా ఉండే మున్సిపల్ అభివృద్ధికి పాటుపడదామని




అన్నారు. అనంతరం కౌన్సిలర్లు అందర్నీ ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు,కోఆప్షన్ మెంబర్లు కమిషనర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరిశుభ్రత లోపం..నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

శివంపేట్,అక్టోబర్ 29 (సూర్యరేఖ) శివంపేట మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన గల పవన్ రెస్టారెంట్ నుండి వస్తున్న మురుగునీరు మొత్తం వెనుక కాలనీ కాలనీవాసులు నడిచే రహదారిపైకి వదులుతున్నారు.ఇంకుడు గుంతకు పైన మూత బిగించకుండా దానిలోనికి మురుగునీటిని వదులుతున్నారు.దీనివలన కాలనీ మొత్తం దుర్వాసన, దోమలు విపరీతంగా ప్రబలి కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు.అంతే కాకుండా ఇంకుడు గుంతకు పైన మూత లేకపోవడం వల్ల చిన్న పిల్లలు దాంట్లో పడే ప్రమాదం పొంచి ఉంది.అంతేకాకుండా రోడ్డు పైకి వస్తున్న మురుగునీటిని తాగేందుకు పందులు అక్కడికి వచ్చి నానా రచ్చ చేస్తున్నాయి. ఈ విషయం గురించి పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించుకున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దయచేసి మా కాలనీవాసుల బాధ అర్థం చేసుకొని ఇప్పటికైనా పై అధికారులు తగు చర్యలు తీసుకుని ఈ సమస్యను పరిష్కరించగలరని కోరుతున్నారు.





# సంజీవని స్పెషలిస్ట్ హాస్పిటల్ లో మెగా మెడికల్ క్యాంపు ఉచిత శిబిరం




**డాక్టర్ నాగరాజు..**

**రామాయంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మెదక్ జిల్లారామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో రామాయంపేట పట్టణ సంజీవిని హాస్పిటల్ ఆధ్వర్యంలో అనేక రకాల రోగులకు హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది.ఈ క్యాంపులో అనేకమంది వృద్దులు రోగ పీడితులు అనేక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ప్రతి ఒక్కరినీ క్షుణంగా పరిశీలించి వారికి సంబంధించిన మందులు అందించడం జరిగిందని డాక్టర్ నాగరాజు తెలిపారు. మాజీ కార్యాల ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ మాట్లాడుతూ...పేద ప్రజలకు అందు బాటులో ఉండడానికి అనేక వ్యాధులకు అవసరమైన చికిత్సలు పరీక్షలు నిర్వహించడం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాధులకు సేవలందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్,డాక్టర్ చంద్రం, బిల్లం శ్యామురెడ్డి,చాకలి స్వాములు,కమ్మరి రమేష్. మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల నుంచి సోషల్ ఎకనామిక్స్ ఎంప్లాయిమెంట్ పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వే ప్రారంభం



**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్**




**రాజేంద్రనగర్,అక్టోబర్ 29** సోషల్ ఎకనామిక్స్ ఎంప్లాయిమెంట్ పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వేను ప్రభుత్వం ప్రారంభించనుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ వెల్లడించారు.ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ..సర్కిల్ పరిధిలోని ఫాతిమానగర్ కాలనీలో ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ మేరకు ప్రజలు సహకరించాలని కోరారు.ప్రతి బూతులో ఎన్యూమరేటర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందుకు అనుగుణంగా సిబ్బంది శిక్షణను పొందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనాలి

**రామయంపేట,అక్టోబర్29 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అలాట్మెంట్ లేక ఇబ్బందులు పడుతున్న రైతులు పంటలు కోతలు కోసి రహదారులపై దాన్యమును ఎండబోసి అమ్ముదామంటే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు ఒక గింజ కూడా కొనని పరిస్థితి ఏర్పడ్డదని రైతులు వాపోతున్నారు. అవసరాలకు ప్రైవేటు రైస్ మిల్లలకు అమ్ముకోవడానికి ప్రభుత్వ అనుమతులు ఇప్పటివరకు అందకపోవడంతో ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు చెప్తున్నారు.అమ్మ పోతే అడవి కొనకపోతే కొరవిలాగా తయారైందని మద్దతు ధర పెంచిన తక్కువ ధరకు ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకోవడానికి రైతులు సిద్ధమవుతున్నారు.కానీ ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రైవేట్ మిల్లర్ కూడా అనుమతులు లేవని కొనే పరిస్థితి లేదని వ్యాపారులు తెలుపుతున్నారు.ఒకవేళ కొనాలంటే ప్రతి ఒక్క మిల్లరు లక్షల రూపాయలు డిపాజిట్ చేయవలసి ఉండడంతో మాకు వచ్చిన గొడవ అని వ్యాపారులు అంటున్నారు.రైతుల ధాన్యం కనీసం వర్షం నుండి కాపాడుకుని రక్షణ లేకపోవడంతో రైతులు ఇంకా



భయపడి పోతున్నారు.ఇది వర్షాకాలం ఉండడంతో రైతుల బాధ వర్ణనాతీతం ప్రభుత్వం వెంటనే ఏదో రకంగా రైతుల ధాన్యాన్ని కొనాలని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# చేపల వేటకు వెళ్లి మృతుడు హత్య..

**చేగుంట,అక్టోబర్29(సూర్యరేఖ)** చేపల వేటకు వెళ్లిన యువకుడు నీట మునిగి మృతి చెందిన సంఘటన నార్సింగి మండల కేంద్రంలోనీ కాముని చెరువులో జరిగింది.స్థానక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సయ్యద్ షకీల్ (27) ప్లంబర్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం తన మిత్రుడు కండ్లకోయ అశోక్ తో చేపల వేట కోసం చెరువుకు వెళ్ళాడు. చేపల వేట కోసం ఇరువురు చెరువులోకి దిగి వేరు వేరు చోట గాలాలు వేశారు.సయ్యద్ షకీల్ ప్రమాదవశాత్తు కాలు జారీ చెరువులోకి పడగా కాళ్లకు చెరువులో ఉన్న వలలు చుట్టుకుని నీట మునిగి మృతి చెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకునీ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రామాయం పేట కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.




## ఎస్సీ కాలనీలో గృహ నిర్మాణ పనులను ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకుడు..



**రామాయంపేట,అక్టోబర్29(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు తన 46వ జన్మదినం సందర్భంగా రామాయంపేట పురపాలక సంఘంలో సఫాయి కార్మికురాలిగా పనిచేస్తున్న నిరుపేద మహిళ కోతి అనితకు 200 చదరపు గజాల స్థలంలో నూతన గృహము నిర్వహిస్తానని తెలిపారు.ఈ మేరకు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులో రామాయంపేట బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు తన చేతుల మీదుగా 200 చదరపు గజాల స్థలంలో ముగ్గు పోసి పునాది తీయుట కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్ కుమార్,హౌసింగ్ గుత్తేదారు చిలుక ఎల్లయ్య,వార్డు ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

**సొసైటీ డైరెక్టర్ బిక్యా నాయక్**



**రామాయంపేట,అక్టోబర్ 29(సూర్యరేఖ)** ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నర్సంపల్లి పెద్ద తండా సొసైటీ డైరెక్టర్ బిక్యానాయక్ అన్నారు.మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం నర్సంపల్లి పెద్ద తండా సొసైటీ డైరెక్టర్ బిక్యానాయక్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నర్సంపల్లి పెద్దతండ సొసైటీ డైరెక్టర్ బిక్యానాయక్ అన్నారు ఆడబిడ్డలకు రూ.2500 వేలు పంపిణీ పించన్ల పెంపు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.మూసినది ప్రక్షాళన పేరుతో సీఎం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని వృధా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. రైతుబంధు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కనీసం రబీ సీజన్లోనైనా రైతుబంధు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. తర్వాత మాట మార్చిందని దేవతలపై ప్రతిజ్ఞలు చేస్తూ ఆరు నెలల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని,చెప్పిన హామీలన్నీ ఎక్కడ పోయానని నిలదీశారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు రూ.4 వేలు,మహిళలకు రూ.2500 తక్షణమే అమలు చేయాలని సొసైటీ చైర్మన్ బిక్యా నాయక్ డిమాండ్ చేశారు.

## కౌన్సిలర్ సాధారణ సమావేశం..




**తుర్కయంజాల్,అక్టోబర్29(సూర్యరేఖ)**తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని రాగన్న కూడా వార్డ్ ఆఫీస్ లో కౌన్సిలర్ లతో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మంగళవారం సమావేశంనీకి ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్,మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి కౌన్సిలర్ తో హాజరై సమావేశం ఏర్పాటు చేశారు.తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని రాగన్నగూడ హెచ్ఎండిఏ లేఔట్ సర్వేనెంబర్ 471 లోగల ఎకరా భూమి,ప్లాట్ నెంబర్11,14, మున్సిపాలిటీ కార్యాలయాలకు కేటాయిస్తూ పాలకమండలి తీర్మానం చేసినట్లు మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యపమంలో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,కంబాలపల్లి ధనరాజ్,నక్క శివలింగం గౌడ్,రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా, బొక్క గౌతంరెడ్డి,కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,పుల్లగుర్రం కీర్తన విజయానంద రెడ్డి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మందిరా ప్రతిష్టాపనకు ఎంపికి ఆహ్వానం..



**చేగుంట,అక్టోబర్29(సూర్యరేఖ)** కాశీ వారణాసిలో నవంబరు 4 నుంచి 13 వరకు జరిగే కోటి పార్తివ శివలింగాల నిమజ్జన ప్రతిష్టాపన కార్యక్రమానికి రావలని మెదక్ ఎంపి మాదవనేని రఘునందన్ రావుకు చేగుంట కమిటి సభ్యులు కోరారు.ఈ మేరకు మంగళవారం హైద్రాబాద్ లోని తన నివాసంలో కమిటి సభ్యులు చేగుంట గోలి సంతోష్ (సింగపూర్) వాస్తవ్వులు,గంప చంద్రశేఖర్ లు ఆహ్వాన పత్రికను అందించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,